## నిజాంపేట్ కమిషనర్‌కు ప్రశంసాపత్రం



దుండిగల్, ఏప్రిల్ 3: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) ప్రశంసాపత్రం దక్కింది. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో 82.79 శాతం ఆస్తిపన్ను వసూలు చేయడంతో కమిషనర్ సాబేర్ అలీకి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. గురువారం సాయంత్రం నగరంలోని సీడీఎంఏ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీదేవి మున్సిపల్ కమిషనర్‌కు ప్రశంశాపత్రం అందజేసి అభినందించారు.

## శేరిలింగంపల్లిలో 4 వేల నకిలీ ఓట్లు : ఈఆర్‌ఓ



రాజకీయనాయకులతో సమావేశమైన నియోజకవర్గ ఈఆర్‌ఓ ప్రశాంతి

మియాపూర్, ఏప్రిల్ 3; ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వివిధ రాజకీయ పక్షాల నాయకులతో నియోజకవర్గ ఓటు నమోదు అధికారి (ఈఆర్‌ఓ), నూతన డీసీ ప్రశాంతి గురువారం తన చాంబర్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా నవీకరణ ప్రక్రియపై రాజకీయ పక్షాలతో చర్చించారు. ఎన్నికల సంఘం ఇచ్చిన నివేదిక ప్రకారం నియోజకవర్గంలో నాలుగు వేల వరకు నకిలీ ఓట్లు ఉన్నాయని వీటిపై బీఎల్‌ఓలతో 15 రోజుల్లోగా క్షేత్రస్థాయిలో విచారించి తదుపరి చర్యలు చేపడతామని ఈఆర్‌వో పేర్కొన్నారు. నాయకులు వాటిని పరిశీలించుకుని డూప్లికేట్ ఓట్ల తొలగింపునకు సహకరించాలని కోరారు. మృతిచెందిన వారి ఓట్ల తొలగింపునకు పకడ్బందీ ప్రక్రియను పాటించాలని సంబంధిత అధికారులకు ఈఆర్‌ఓ సూచించారు. సమావేశంలో ఎన్నికల విభాగం సిబ్బంది, రాజకీయ పక్షాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముంపు సమస్యలు తలెత్తకుండా పనులు చేపట్టాలి

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 3: వర్షాకాలంలో ముంపు సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న చెరువులు, నాలాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కురుమయ్యగారి నవీన్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కూకట్‌పల్లి జోనల్ ఆఫీస్‌లో అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో వారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ... నియోజకవర్గంలోని వివిధ చెరువులు, నాలాల అభివృద్ధికి గతంలోనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించామని... వాటిని త్వరగా పూర్తిచే యాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. చెరువుల సుందరీకరణ, నాలాల అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టే స్థల సేకరణలో సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. టీడీఆర్ విషయంలో సంబంధిత భూయజమానులతో మాట్లాడి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, సబియా బేగం, పండాల సతీశ్‌గౌడ్, ముద్దం నరసింహ యాదవ్, పగుడాల శిరీష బాబురావు, మాజీ కార్పొరేటర్లు శ్రావణ్ కుమార్, బాబురావు, మైనార్టీ అధ్యక్షుడు గౌసుద్దీన్, ఇంజినీరింగ్, జలమండలి, హెచ్ ఎండీఏ, ఎస్ఎన్‌డీపీ, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి జోనల్ ఆఫీసులో అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, జడ్సీ అపూర్వచౌహాన్, కార్పొరేటర్లు

### శ్రీరామనవమికి అన్ని ఏర్పాట్లు చేయాలి

కూకట్‌పల్లి సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆలయ ప్రాంగణంలో వివిధ విభాగాల అధికారులతో వారు సమీక్ష నిర్వహించారు. సీతారాముల కల్యాణ వేడుకల్లో శాంతిభద్రతలు, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, భక్తులకు తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని, భోజన ప్రసాద వితరణకు కోసం ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లతో పాటు ఆలయ కమిటీ చైర్మన్ తులసిరావు, ఈవో ఆంజనేయులు, ఆలయ స్థపతి వల్లినాయకం, మాజీ చైర్మన్ సూర్యారావుతోపాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి రామాలయంలో శ్రీరామనవమి ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ తదితరులు

### కూకట్‌పల్లిలో సన్నబియ్యం పంపిణీని ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

కూకట్‌పల్లిలోని పౌరసరఫరాల శాఖ పంపిణీ కేంద్రంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యానారాయణ తదితరులు ఉన్నారు.

## కృత్రిమ మేధస్సుతో నూతన ఆవిష్కరణలు చేయాలి

- జేఎన్టీయూహెచ్ వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి



జేఎన్టీయూహెచ్‌లో గోల్డెన్ జూబ్లీ భవనం ప్రారంభోత్సవంలో పాల్గొన్న వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి, రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు తదితరులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 3: కృత్రిమ మేధస్సును ఉపయోగించి.. సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు రూపొందించాలని జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ టీ. కిషన్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం వర్సిటీ ఐటీ విభాగంలో స్పిరిట్–2025 పేరుతో నిర్వహించిన జనరేటివ్ ఏఐ వర్క్‌షాప్‌ను వీసీతోపాటు రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, కళాశాల ప్రిన్సిపాల్ జీవీ నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆధునిక ప్రపంచంలో కృత్రిమ మేధస్సును ప్రతి రంగంలో ఉపయోగించి అద్భుతమైన ప్రగతిని సాధిస్తుందన్నారు. విద్య, ఉపాధి, వ్యాపార పరంగా ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు ప్రకృతికి అనుగుణంగా ముందుకు సాగాలని.. నూతన పరిశోధనలు చేసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఉమారాణి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

### జేఎన్టీయూహెచ్‌లో గోల్డెన్ జూబ్లీ భవనం ప్రారంభం

జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీలో నూతనంగా నిర్మించిన గోల్డెన్ జూబ్లీ భవనాన్ని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. అధునాతన సౌకర్యాలతో నిర్మించిన ఈ భవనం స్టార్టప్‌లు, ప్లేస్మెంట్ సెల్, పరిశోధన కార్యకలాపాలకు కేంద్రంగా మారుతుందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ విజయ్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, అనుబంధ విభాగాల డైరెక్టర్లు, కళాశాల ప్రిన్సిపాల్స్, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య సినిమా వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

జియాగూడ, ఏప్రిల్ 3 : దొడ్డి కొమురయ్య 98వ జయంతిని పురస్కరించుకొని హైదరాబాదులో గురువారం దొడ్డి కొమురయ్య సినిమా వాల్‌పోస్టర్‌ను ప్రొఫెసర్ కంచె ఐలయ్య, దొడ్డి కొమురయ్య మనుమడు దొడ్డి చంద్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రను సినిమాగా రూపొందించి ప్రపంచానికి తెలియజేయడం సంతోషకరమన్నారు. చిత్ర దర్శకుడు సేనాపతి మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సినిమా చరిత్ర సృష్టించబోతున్నదన్నారు.

## ‘ఎఫ్‌టీఎల్’లో అక్రమ నిర్మాణం తొలగింపు

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్



మక్త మహబూబ్‌పేట్ పెద్ద చెరువులో చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేస్తున్న దృశ్యం

మియాపూర్, ఏప్రిల్ 3: మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్త మహబూబ్‌పేట్ పెద్ద చెరువులో సుమారు 300 గజాలకు పైగా స్థలాన్ని ఆక్రమించి కొం దరు భారీ నిర్మాణం చేపట్టారు. దీనిపై ‘నమస్తే తెలంగాణ’లో బుధవారం ‘ఎఫ్‌టీఎల్‌లో అక్రమ నిర్మాణం’ శీర్షికన ఓ కథనం ప్రచురితమైంది. వెంటనే స్పందించిన రెవెన్యూ అధికారులు గురువారం సదరు నిర్మాణాన్ని జేసీబీ సాయంతో నేలమట్టం చేశారు. చెరువు పరిధిలోని స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు.

## ఆర్.కృష్ణయ్యకు జ్యోతిరావు పూలే అవార్డు

అబిడ్స్, ఏప్రిల్ 3: బీసీ నేత, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్యను జ్యోతిరావు పూలే ఎక్సలెన్సీ అవార్డు 2025కు ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అక్తార్ అలీ తెలిపారు. గురువారం రాష్ట్ర శాఖ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో రాష్ట్రం నుంచి ఒక్కరికి ఇచ్చే అవార్డును ఆర్.కృష్ణయ్యను ఎంపిక చేశామన్నారు. ఈనెల 11న ఉదయం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆయన్ను సన్మానించనున్నట్లు తెలిపారు, గత 50 సంవత్సరాలుగా సమస్యల పరిష్కారానికి ధర్నాలు, ప్రదర్శనలు, రాస్తారోకోలు, ఆఫీసుల ముట్టడి, అసెంబ్లీ ముట్టడి లాంటి కార్యక్రమాలు నిర్వహించి పరిష్కారానికి కృషి చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియమకాల్లో 27% రిజర్వేషన్లను అప్పటి ప్రధానమంత్రి పీవీనరసింహారావుతో చర్చించి విజయం సాధించారని తెలిపారు.

## ‘వర్సిటీ భూముల’పై ఎమ్మెల్యే గాంధీ మౌనం వీడాలి

మియాపూర్, ఏప్రిల్ 3: తన నియోజకవర్గంలోని సెంట్రల్ యూనివర్సిటీ భూములపై విద్యార్థులు ఆందోళన చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఎందుకు మౌనం వహిస్తున్నారని హైదర్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు, న్యాయవాది సిందం శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఓవైపు విద్యార్థులకు అండగా బీఆర్ఎస్ పోరాడుతుంటే.. ఎమ్మెల్యే మాత్రం తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని చెప్పాడని, అలాగైతే వెంటనే ఈ అంశంపై స్పందించి విద్యార్థులకు తోడుగా నిలవాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి సంపద సృష్టించడం చేతకాక సెంట్రల్ యూనివర్సిటీ భూముల పందేరానికి సిద్ధమయ్యారని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పర్యావరణంపై ఉపన్యాసాలు ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి సెంట్రల్ యూనివర్సిటీలో పచ్చని చెట్లు నేల కొరుగుతున్నా, జంతువులు హాహాకారాలు చేస్తున్నా ఎందుకు వినపడటం లేదని శ్రీకాంత్ ప్రశ్నించారు. కాలుష్యాన్ని నివారించే సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయాన్ని వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి



లబ్ధిదారులకు సీఎం సహాయనిది చెక్కులను అందజేస్తున్న శంభీపూర్ కృష్ణ

దుండిగల్, ఏప్రిల్ 3: సీఎం సహాయనిధి పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి శంభీపూర్‌లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు చొరవతో 15 మందికి మంజూరైన రూ.3 లక్షల 39 వేల సీఎం సహాయనిధి చెక్కులను గురువారం ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. ఆర్థికంగా ఇబ్బందులతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, భారత్ కుమార్, సీనియర్ నాయకులు ఉట్ల శ్రీహరి, గణేశ్‌తో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కొంపల్లిలో రోడ్డు ఆక్రమణల కూల్చివేత



కుత్బుల్లాపూర్,ఏప్రిల్3: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో సినీ ప్లానెట్ నుంచి సిద్ధి కన్వెన్షన్ వరకు రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసిన వ్యాపార సముదాలను బుధవారం మున్సిపాలిటీ, హైడ్రా, పోలీస్ అధికారులు కూల్చి వేశారు. 60 ఫీట్ల వెడల్పుతో ఉన్న ఈ రోడ్డును దాదాపుగా ఐదు ఆరు ఫీట్లు ముందుకు జరిగి వ్యాపార సముదాయాలు విస్తరించారు. దాంతో వాహనాల రాకపోకలకు, పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తడంతో స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే ఆయా శాఖల అధికారులు రంగంలోకి దిగి రోడ్డు ఆక్రమించి నిర్మించిన సుమారు 20 వ్యాపార సముదాయాలను కూల్చివేసినట్లు సమాచారం.

## దొడ్డి కొమురయ్య పోరాటం స్ఫూర్తిదాయకం..



అల్లాపూర్, ఏప్రిల్3: తెలంగాణ తొలి సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శనీయమని హిందూవాహిని కూకట్‌పల్లి బాగ్ కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దొడ్డి కొమరయ్య 98వ జయంతిని పురస్కరించుకొని హిందు వాహిని ఆధ్వర్యంలో గాయత్రి నగర్ ప్రధాన కూడలి వద్ద అయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వెంకటరామిరెడ్డి, సుదర్శన్ ముదిరాజ్, శ్రీనివాస్,నాగరాజ్ గౌడ్, జితేందర్, నరసింహ, శశి, కాశీనాథ్ చారి,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త కాలనీలకు ఆర్టీసీ బస్సులు నడిపిస్తాం : డీఆర్‌ఎం



బాలానగర్, ఏప్రిల్ 3 : కొత్తగా ఏర్పడిన కాలనీలు,బస్తీల ప్రజలు ఇబ్బంది పడకుండా ఆర్టీసీ బస్సులు నడిపిస్తామని కూకట్పల్లి డిప్యూటీ రీజనల్ మేనేజర్ అపర్ణకల్యాణి తెలిపారు. గురువారం ప్రశాంత్‌నగర్ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలోని తన కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలకు బస్సులను మరింత చేరువ చేసేందుకు ఆర్టీసీ ప్రయత్నిస్తుందని తెలిపారు. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని కూకట్‌పల్లి, మియాపూర్–2, జీడిమెట్ల మేడ్చల్ హెచ్‌సీయూ డిపోల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు బస్సు సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఫతేనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జిపై డివైడర్ల ఏర్పాటు కారణంగా నిలిచిపోయిన ఫతేనగర్‌కు బస్సు లను సౌకర్యం కల్పించేందుకు పున:పరిశీలిస్తామని డీఆర్‌ఎం తెలిపారు.

## కాలనీ అభివృద్ధికి తోడ్పాటునందిస్తా..: కార్పొరేటర్



కాలనీ నూతన కమిటీ ప్రతినిధులతో కార్పొరేటర్ శ్రీకాంత్

మియాపూర్ ,ఏప్రిల్ 3: శ్రీల గార్డెన్ కాలనీలోని లక్ష్మీ ఇంపీరియా అపార్ట్‌మెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు గురువారం మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి తన తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. అపార్ట్‌మెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్, అసోసియేషన్ సభ్యులు రాజేందర్ నాయుడు, సతీశ్‌బాబు, మధుకర్‌రెడ్డి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే అండర్ పాస్ వద్ద బారికేడ్ ఏర్పాటు



అల్లాపూర్, మార్చి 3: రాజీవ్‌గాంధీ నగర్ అండర్ పాస్ కిందినుంచి భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో నిత్యం ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోందని స్థానికులు కార్పొరేటర్ సబీహాబేగంకు ఫిర్యాదు చేశారు. స్పందించిన కార్పొరేటర్ రైల్వే శాఖ అధికారులతో మాట్లాడి భారీ వాహనాలు తిరగకుండా అండర్ పాస్ వద్ద బారికేడ్‌ను ఏర్పాటు చేయించారు. సమస్య పరిష్కారం కావడంతో సయ్యద్ రియాజ్, అస్లాం,రాంబాబు, మల్లేశ్ తదితరులు బస్తీ వాసులు కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## శివాజీ మహారాజ్‌కు ఘన నివాళి



కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 3: ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా గురువారం కూకట్‌పల్లి జనసేన కార్యాలయంలో శివాజీ చిత్రపటానికి నియోజకవర్గం ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొల్ల శంకర్, వెంకటేశ్వర్‌రావు, మహేశ్, ప్రసాద్, మోహన్, సూర్య, రమేశ్, శేఖర్, మారుతి, సుబ్బు, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల్లో సమ్మె సైరన్

శామీర్‌పేట, ఏప్రిల్ 3 : పంచాయతీ కార్మికుల జీవితాలతో కాం గ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. అలియాబాద్ గ్రామ పంచాయతీ వద్ద తమకు పెండింగ్ జీతాలు చెల్లించాలని పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు గురువారం బీఆర్ఎస్ నేతలు, మాజీ పాలకవర్గ సభ్యులు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు లింగం, నాయకులు జగదీశ్ గౌడ్, వెంకటేశ్, కారోబార్‌లు నరోత్తం రెడ్డి, సుధాకర్, కార్మికులు సత్త య్య, ముత్యాలు, కృష్ణ తదితరులు ఉన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో కుండపోత వాన

- రోడ్లు జలమయం.. స్తంభించిన ట్రాఫిక్
- వాహనదారుల ఇక్కట్లు



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రోడ్లపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 3: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మధ్యాహ్నం వర్షం దంచి కొట్టింది. ప్రధాన రహదారులపై వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకాలు ఎదురయ్యాయి. కాలనీలో అంతర్గత రోడ్లు వర్షపు నీటితో ప్రవహించడంతో కాలనీవాసులు ఇబ్బందులకు గురయ్యారు. రోడ్లపై నీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో వాహనాలు దాదాపు అర్ధ గంట పాటు స్తంభించాయి. ఉదయం నుంచి మండుటెండకు ఉక్కిరి బిక్కిరి అయిన ప్రజలకు వర్షం పడటంతో చల్లదనంతో ఉపశమనం లభించింది. ప్రధాన రహదారులపై వాహనాల మళ్లింపు కోసం ట్రాఫిక్ అధికారులు, జీహెచ్‌ఎంసీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు.



కూకట్‌పల్లి : బోయిన్‌పల్లిలో వర్షపు నీటిలో కారు

### అకాల వర్షంతో.. రోడ్లపై వరద నీరు

కేపీహెచ్‌బీ కాలనీ : అకాల వర్షానికి కూకట్‌పల్లిలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఓల్డ్ బోయిన్‌పల్లిలోనీ సమతా నగర్‌రోడ్ నంబర్ 5,6,7లలో వర్షపు నీరు రోడ్లపై చేరడంతో రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. వాహనాలు సగం వరకు నీటమునిగాయి. ఆయా ప్రాంతాల్లో అక్కడక్కడా రోడ్లపై నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

### సహాయక చర్యల్లో మాన్‌సూన్ బృందాలు

మాదాపూర్ : హఠాత్తుగా కురిసిన భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. గురువారం హఫీజ్‌పేటలోని ప్రధాన, అంతర్గత రహదారిలో రోడ్లపై మోకాలు లోతు వరకు నీళ్లు నిల్వడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ మాన్‌సూన్ బృందాలు రోడ్లపై నిలిచిన వర్షపు నీటిని యంత్ర పరికరాల సహాయంతో తొలగించారు.



హఫీజ్‌పేట పరిధిలో వరద నీరు వెళ్లేందుకు కృషి చేస్తున్న మాన్‌సూన్ బృందం

హఫీజ్‌పేట్‌లోని టపాడియ మాల్, హ్యాపీ మొబైల్స్‌తో పాటు గంగారం తదితర చోట్ల రోడ్లపై నీరు నిలవడంతో వాహనదారులకు ఇబ్బందికలగకుండా చర్యలు తీసుకున్నారు.

## అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



జీడిమెట్ల, ఏప్రిల్ 3 : అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని బాలానగర్ జోన్ డీసీపీ కె.సురేశ్‌కుమార్ అన్నారు. గురువారం జీడిమెట్ల ఐలా కార్యాలయంలో అన్ని ఇండస్ట్రియల్ మేనేజ్‌మెంట్ అధికారులతో ఫైర్‌సేఫ్టీపై సమావేశం నిర్వహించారు. ఏసీపీ హనుమంతరావు, టీఎస్ఐఐసీ మేడ్చల్ సిద్దిపేట జోనల్ మేనేజర్ అనురాధ, అసిస్టెంట్ డైరెక్టర్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, ఐలా చైర్మన్ పీడీఎస్ఎన్ రాజు, జీడిమెట్ల సీఐ మల్లేశ్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## 108 మంది ఏబీవీపీ విద్యార్థుల అరెస్ట్

- హెచ్‌సీయూ వద్ద అదుపులోకి తీసుకున్న పోలీసులు

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 3: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థుల ఆందోళనకు మద్దతు తెలుపుతూ క్యాంపస్‌కు చేరుకున్న 108 మంది ఏబీవీపీ కార్యకర్తలను గచ్చిబౌలి పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. గురువారం ఉదయం సెంట్రల్ యూనివర్సిటీలోకి ఒక్కసారిగా చొచ్చుకు వెళ్లేందుకు ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకులు, విద్యార్థులు దూసుకు వచ్చారు. అప్పటికే సెంట్రల్ యూనివర్సిటీ వద్ద భారీగా మోహరించిన పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు ఏబీవీపీ నాయకులను అడ్డుకున్నారు. యూనివర్సిటీ వద్ద ఏబీవీపీ నాయకులకు పోలీసులకు మధ్య తోపులాట, వాగ్వాదం చోటుచేసుకుంది. దాంతో ఏబీవీపీ నాయకులను చల్లాచెదురుగా చెదరగొట్టిన పోలీసులు అనంతరం 108 మంది విద్యార్థులను అదుపులోకి తీసుకొని మొయినాబాద్, రాజేంద్రనగర్, నార్సింగి పోలీస్‌స్టేషన్లకు తరలించారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాచిగూడ, ఏప్రిల్ 3: రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన కాచిగూడ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ చిమ్నా నాయక్ తెలిపిన ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తి (55) ఉప్పుగూడ–యకత్‌పురా రైల్వే స్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. రైల్వే పోలీసులు చేరుకుని మృతదేహన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృ తుడు ఆకుపచ్చ చొక్కా, నల్ల ప్యాంటు ధరించి, 5. 4 అడుగుల ఎత్తు ఉన్నట్లు తెలిపారు.

## స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి



మూసాపేట ఏప్రిల్ 3: స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ తెలిపారు. అకాల వర్షంతో బబ్బుగూడ నాలా నిండి ఇండ్లలోకి నీరు వచ్చే ప్రమాదం ఉందని గురువారం స్థానికులు విషయాన్ని మాజీ కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. వెంటనే ఆయన ఆ ప్రాంతంలో పర్యటించి నాలా ప్రవాహాన్ని పరిశీలించారు. నాలాలో చెత్తా చెదారం పేరుకుపోయి ప్రవాహానికి అడ్డు తగులుతుందని అధికారులను సంప్రదించి వ్యర్థాలను తొలగించడానికి చర్యలు చేపట్టాలని సూచించారు, కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తిరుపతి, కాలనీల అధ్యక్షులు బోడ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మాజీద్, వెంకటేశ్, హరిబాబు, రాజ్‌కుమార్, సుందర్, మణిరాజ్‌గౌడ్, ఆజామ్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE SIDDIPET DISTRICT TELANGANA STATE**

**1) I.A.No.209 of 2025 in I.A.No.392 of 2024 in O.S.No.42 of 2024**
**2) I.A.No. 210 of 2025 in I.A.No.293 of 2024 O.S.No.42 of 2024**
**3) I.A.No.211 of 2025 in O.S.No.42 of 2024**
**4) I.A.No.208 of 2025 in I.A.No.393 of 2024 in O.S.No.42 of 2024**
**5) I.A.No.212 of 2025 in I.A.No.392 of 2024 in O.S.No.42 of 2024**

Between:
T.E.Mathai ...Plaintiff
AND
Kanchuganti Shankaraiah & 11 Others ...Defendants

**NOTICE**

To,
Kakarla Ramesh,
S/o. Kakarla Subba Rao,
Respondent No.8/Defendant No.8
R/o. G-1, Mayuris Aiswrya Estate,
Plot No. 59 & 60, Phase-2,
K.N.Reddy Colony, Nizampet Village,
Nizampet, Ranga Reddy District.

Please take notice that the above named plaintiff has filed the above suit for declaration of title, recovery of possession and cancellation of documents with a consequential relief of injunction against you and other defendants for not to change the nature of property nor alienate the same to third parties pending disposal of the suit. The above case along with above interlocutory applications is coming for your appearance and notice on 17-04-2025 at 10:30am. You are hereby called upon to be present either personally or through your advocate on the said date before the Hon'ble Court mentioned above, failing which the matter will be decided in your absence.

Hence this notice
(By the order of the Hon'ble Court.)

**M/s. ANOOP KUMAR VEDATI ASSOCIATES & ADVOCATES**
**H.No.7-1-67/1, 6th Floor, Flat No.601, Legend Solitaire Apartments, D.K Road, Ameerpet, Hyderabad-16. Cell: 9948096279**